పొర్లుకట్ట ప్రాంతంలో గోడ, డ్రైన్‌కు శంకుస్థాపన

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: పొర్లుకట్ట ప్రాంత వాసుల కోరిక మేరకు, గోడ, డ్రైన్ పనులకు, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు ఆదేశించారు. 40 ఏళ్లుగా ప్రహరీ గోడ, డ్రైన్ సమస్యగా ఉందని, స్థానిక ప్రజలు తెలియజేసినట్లు తెలిపారు. ఆ పనులకు నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్లు తహసీన్, రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, ఇంతియాజ్, స్థానిక టిడిపి ముఖ్య నేతలు, నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

సోమవారం 08 డిసెంబరు, 2025 | 4 పేజీలు

ప్రభుత్వ ఆసుపత్రిని అకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రాత్రి 7 గంటలకు కోవూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఆకస్మిక తనిఖీ చేసేందుకు రావడంతో ఆసుపత్రి సిబ్బంది దిగ్భ్రాంతికి గురయ్యారు. నైట్ షిఫ్ట్ లో ఉండాల్సిన డాక్టర్లు నర్సులు ఉన్నారా లేరా అని ఆమె పరిశీలించారు. ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ గా ఉన్న వారికి అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. కోవూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్లో సిబ్బంది హాజరుపై ఫిర్యాదు రావడంతో ఆకస్మిక తనిఖి చేపట్టినట్టు ఆమె తెలిపారు. 10 మంది ఇన్ పేషెంట్లు ఉన్నారని, నైట్ షిఫ్ట్ లో ఉండాల్సిన సిబ్బంది కూడా విధులకు హాజరై ఉన్నారని ఆమె పేర్కొన్నారు. హైవేకి దగ్గరగా ఉన్న హాస్పిటల్ కావడంతో ఎమర్జెన్సీ కేసులు వస్తుంటాయని నైట్ డ్యూటీలో ఉండాల్సిన డాక్టర్లు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. హాస్పిటల్‌కి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందియాలని ఆమె డాక్టర్లను సిబ్బందికి సూచించారు. హాస్పిటల్ మౌలిక వసతుల కొరత గురించి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పందిస్తూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా కోవూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు టిడిపి సీనియర్ నాయకులు మల్లారెడ్డి, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు పంపిణీ

పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : విపిఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు జిల్లా ప్రజలకు ఒక వరం అని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు.ఆదివారం ఉదయం నెల్లూరు కనుపర్తిపాడు లోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్లో వి పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు పంపిణీ కార్యక్రమానికి మంత్రి నారాయణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. మంత్రి నారాయణ కు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఘన స్వాగతం పలికారు.అనంతరం దివ్యాంగులకు ట్రై సైకిళ్లను ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు.ఈ సందరరేగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 85 మంది దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిల్ అందించడం చాల సంతోషంగా ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా వెయ్యికి పైగా ట్రై సైకిళ్లను వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా అందించడం దివ్యాంగుల పట్ల వారి సేవాభావానికి నిదర్శనంగా చెప్పారు. రాజకీయాల్లోకి రాకముందే వేమిరెడ్డి దంపతులు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, ఇది అరుదైన విషయమని మంత్రి కొనియాడారు. రాజకీయాల్లో కూడా డబ్బులు సంపాదన కోసం రాలేదని కేవలం ప్రజలకు మరింత దగ్గరగా సేవలు అందించడమే లక్ష్యంగా వచ్చినట్లు చెప్పారు. వేమిరెడ్డి లాంటి పార్లమెంటు సభ్యులు తన నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వేమిరెడ్డి సహకారంతో 53,54 డివిజన్ ప్రజల కోసం షాదీ మహల్ పనులను మొదలుపెట్టినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సూచనల మేరకు వేమిరెడ్డి తో కలిసి నెల్లూరు నగరాన్ని మోడల్ సిటీగా అభివ ృద్ధి చేస్తామని ఈ సందరరేగా మంత్రి నారాయణ స్పష్టం చేశారు. కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తాము రాజకీయాల్లోకి రాకముందు నుంచే సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. విపిఆర్ విద్య, విపిఆర్ వైద్యం, విపిఆర్ నేత్ర, అమ ృత ధార వంటి అనేక సేవా కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా విస్త ృతంగా చేపడుతున్నట్లు చెప్పారు. పేద ప్రజలకు తమ వంతుగా మంచి చేయాలని లక్ష్యంతో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లుచెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, బల్లి కల్యాణ్ చక్రవర్తి, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :బాలాజీ నగర్ పోలీసు స్టేషన్ మ్యాప్ పరిధులు, స్థితిగతులు, పరిసరాలను, రిసెప్షన్ గదిని పరిశీలించి, స్టేషన్ పరిధిలో ఉన్న నేర, శాంతి భద్రతల పరిస్థితులను పరిశీలించినయస్పిచట్ట వ్యతిరేక అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశాలు.ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలి. దొంగతనం కేసులలో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలి.అనుమానాస్పద మరణాలు,మహిళా సంబంధిత కుటుంబ తగాదాలు, మిస్సింగ్ కేసులలో సత్వరమే స్పందించాలని ఆదేశాలు.దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని, సదరు కేసులలో తగిన సూచనలు సలహాలు. ఫిర్యాదదారులతో మర్యాదగా నడుచుకోండి.. కనీస సౌకర్యాలు అందించి, ధైర్యం కల్పించి, సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా ఉండాలి.పోలీసు స్టేషన్ సిబ్బంది యొక్క యోగ క్షేమాలు అడిగి, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వారి యొక్క గ్రీవెన్స్ ను అడిగి, అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.

సిపిఐ ఆధ్వర్యంలో ఈశ్వరాచారి మరణానికి

కొవ్వొత్తులతో నిరసన

విశాలాంధ్ర- కందుకూరు: కులగణనలలో బీసీ కుల గణన చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూచి సురేష్ బాబు అన్నారు స్థానిక అంబేద్కర్ సెంటర్లో సిపిఐ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లపై ఆత్మహుతి చేసుకున్న విశ్వబ్రాహ్మణ ఈశ్వరాచారి మ ృతికి కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ఆత్మాహుతికి పాల్పడి బీసీల ఎదుగుదలకు బాటలు వేసిన ఈశ్వరాచారికి సిపిఐ తరఫున విప్లవ అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.
పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఈ సందరరేగా డిమాండ్ చేశారు. ఈశ్వరాచారి త్యాగం వ ృథా పోకుండా బీసీల ఐక్యతకు

2

సేవ్ కలువాయి అంటూ

అర్ధనగ్న ప్రదర్శన

విశాలాంధ్ర-కలువాయి: మండల కేంద్రం కలువాయి లోని బస్టాండ్ సెంటర్ వద్ద ఆదివారం స్థానిక ప్రజలు కలువాయి మండలాని తిరుపతి జిల్లాలో కలపవద్దు అని నెల్లూరు జిల్లాలోనే ఉంచాలి అని సేవ్ కలువాయి అంటు అర్ధనగ్న ప్రదర్శన తో తమ నిరసనను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాస్థాయి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాలంటే రాను పోను ఒకరోజు పడుతుందని, నెల్లూరు జిల్లాలో హాస్పిటల్ వంటి సౌకర్యాలు కూడా దగ్గరగా

2లో

ఎస్టియు జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : 79వ నెల్లూరు జిల్లా ఎస్టియు కార్యవర్గం సమావేశం రామకోటయ్య భవన్(సిపిఐ ఆఫీసు) నందు ఆదివారం జరిగింది. జిల్లా పరిశీలకులుగా రాష్ట్ర కమిటీ బాధ్యులు వి ప్రభాకర్ రావు గ అధ్యక్షతవహించికార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఆమోదింప చేశారు ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి, సిపిఐ కార్యవర్గ సభ్యులు పి. మాలకొండయ్య హాజరైనారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య వ్యవస్థలో ఉపాధ్యాయుల పరిస్థితి చాలా దైర్యంగా ఉందని, కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు తగిన విధంగా ఉపాధ్యాయులు లేక పలు ఇబ్బందులు పడుతూ ఉంటే ప్రభుత్వం మాత్రం దానిపైన చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అదే విధంగా కొన్ని పాఠశాలలను విలీనం చేయడం తద్వారా పాఠశాలలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసే పరిస్థితుల్లో లేరని కనుక రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఈ సమావేశం లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై వారు చేసే పోరాటాలకు భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లవేళలా అన్నదండలుగా ఉంటుందని ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణం స్పందించాలని విద్యాశాఖ మంత్రి విదేశాలు వెళ్లడమే తప్ప ఉపాధ్యాయుల సమస్యల మీద తగిన శ్రద్ధ చూపటం లేదని అటు ఉపాధ్యాయులు ఇటు విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే తాను మాత్రం విదేశా పర్యటనల్లో ఉండటం సరికాదని ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రిగా ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి పెట్టి వారి సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని డిమాండ్ చేశారు. అనంతరం . ఈ సమావేశంలో ఎస్టియు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. గౌరవ అధ్యక్షులు : జి రాజ మనోహర్ , అధ్యక్షులుఎం సుదర్శనం ప్రధాన కార్యదర్శి కె.నరసింహం, ఆర్థిక కార్యదర్శి పి సుమన్ రాష్ట్ర కౌన్సిలర్స్ ఏ.రాజు, కే. రాజ్ కుమార్,అసోసియేట్ అధ్యక్షులుగా ఎం వెంకటేశ్వర్లు అసోసియేట్ ప్రధాన కార్యదర్శి బి మాల్యాద్రి,ఉపాధ్యక్షులుగా. జి రవి,ఈ.పీ. నరసింహులు,. సిహెచ్ వెంకటరత్నం స్టేట్ కమిటీ మెంబర్గా: సిహెచ్ వెంకటసుబ్బయ్య కార్యదర్శులుగా కె రవీంద్ర ఎం సోమేశ్వర రావు మహిళా కార్యదర్శిగా జి మాధవి, ఎన్ కల్పనా దేవి సిపిఎస్ కన్వీనర్ కే లక్ష్మయ్య ఉపాధ్యాయ వాణి కన్వీనర్ కే రామయ్య,మున్సిపల్ విభాగం కన్వీనర్ జి శ్రీనివాసులు. తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

గిరిజన బాలికలకు విద్యే ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-కావలి: సమాజంలో నిరుపేదల బిడ్డలకు విద్యే యే ఉజ్వల భవిష్యత్తు అని ఆంధ్ర ప్రదేశ్ గిరిజన గురుకుల బాలికల పాఠశాల యస్. యం . సి కమిటీ సభ్యులు లోక్ అదాలత్ సభ్యులు యం . మలకొండా రెడ్డి పేర్కొన్నారు .శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ గిరిజన గురుకుల బాలికల పాఠశాల కావలి లో మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించినారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి యం. మలాకొండా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గిరిజన కాలనీ లో నివసిస్తున్న గిరిజన తల్లిదండ్రులు పిల్లలను పాఠశాల కు పంపి ఉన్నత విద్య ను అభ్యసించడానికి ప్రోత్సహించాలని కోరారు . బాల బాలికలు బడి బయట తిరగకుండా బాల్య వివాహాలు నిర్మూలించకుండా విద్యే ఉజ్వల బవిష్యత్తు అని తల్లిదండ్రులుకు తెలిపారు. తల్లి దండ్రులుకు విద్యా చట్టం పై అవగాహన కల్పించారు . ఈ కార్య క్రమానికి ఆంధ్ర ప్రదేశ్ గిరిజన గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ జి సుజాత అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు బంగారు భవిష్యత్తు కల్పిస్తామని అలాగే క్రమశిక్షణ, విలువలతో విద్యా భోదన అందిస్తున్నాం మని తెలిపినారు .పిల్లలకు వసతి, మంచి ఆహారం, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు లో ప్రోత్సహిస్తున్నామని తెలిపినారు. ప్రభుత్వం అందజేస్తున్న అన్ని సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు, తదనంతరం బాల్యా వివాహాలన్నీ నియంత్రించడానికి ప్రతిజ్ఞ చేసినారు. ఈ కార్య క్రమము లో యస్ . యం .సి కమిటీ చైర్మెన్ ఇండ్ల .శారద, యస్ .యం .సి కమిటీ సభ్యులు , ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు .

అప్పన్న పరిస్థితి బాగోలేదంటేనే సహాయం చేశాం:ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : అప్పన్న అనే వ్యక్తి కుటుంబానికి జరుగుబాటు లేకపోవడంతోనే తాను సేవా భావంతో రూ.50 వేలు చెక్కు ఇచ్చానని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారిపై చేసిన అనవసర ఆరోపణలకు ఎంపీ వేమిరెడ్డి స్పష్టత ఇచ్చారు. కనుపర్తిపాడులోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు.వైఎస్ జగన్ తనపై అనవసరంగా కామెంట్స్ చేశారని, తాను ఏంటో ఆయన ఆత్మకే వదిలేస్తున్నానన్నారు. ఎవరు చెబితే తాను ఇచ్చానో తెలియదా అని ప్రశ్నించారు. శ్రీ కాకుళంకు చెందిన అప్పన్న అనే వ్యక్తి పేదవాడు, జరుగుబాటు లేదు అని నాడు వైవీ సుబ్బారెడ్డి దగ్గర చేరితే, సుబ్బారెడ్డి తాను సహాయం చేయలేను అని నన్ను అడిగితే..ఈ రోజు ఏ విధంగా అయితే సహాయం చేశానో ఆ రోజు కూడా అలాగే చేశానని కుండబద్దలు కొట్టారు. తాను మాట్లాడే విషయాలు సత్యమా, కాదా అనేది దేవుడి ముందుకు వచ్చి ప్రమాణం చేయాలన్నారు. ఎవరైనా నా దగ్గరికి వచ్చి జరుగుబాటు లేదని అంటే.. ఇప్పటికీ కూడా చాలామందికి సహాయం చేస్తున్నానని, తాను నెలలో సహాయం చేసేవాళ్ల లిస్ట్ తీస్తే చాలామంది ఉంటారన్నారు. ఈ విషయాలు వారికి కూడా తెలుసని, ఎవరు చెబితే ఇచ్చానో వారి దృష్టిలో ఉందన్నారు. అసలు తనపై అలాంటి మాటలు మాట్లాడాల్సిన అవసరమే లేదని ఖండించారు. సేవాభావంతోనే తాను సహాయం చేస్తుంటానని, సేవ చేయడం కూడా తప్పుతోందని అన్నారు. బండలు మోయాల్సి వస్తోందని ఆవేదన చెందారు. ఎంత చేశామో, ఎవరికి చేశామో, మనం చేసే మంచేంటో దేవుడికే తెలుసని, జగన్ మోహన్‌రెడ్డి మాటలు బాధేశాయి కాబట్టే ఇప్పుడు చెబుతున్నానన్నారు.

యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశంలో ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు : నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి, ఆ వ్యవస్థకు మంచి రోజులు వచ్చాయని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం కందుకూరులో జరిగిన యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపించిన నాగేశ్వరరావు , మిగిలిన సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రభుత్వ ఉపాధ్యాయుల పట్ల అత్యంత అవమానకరంగా వ్యవహరించేవారని అన్నారు. మద్యంషాపుల వద్ద ఉపాధ్యాయులకు డ్యూటీలు వేసిన విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ, కనీసం జీతాలు సక్రమంగా ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారని అన్నారు. ఉపాధ్యాయులు ప్రతినెలా దాచుకున్న సొమ్మును కూడా తీసుకోలేని దారుణ పరిస్థితులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రశ్నించిన ఉపాధ్యాయులను అడుగడుగునా అణగదొక్కేందుకు ప్రయత్నించారని, చివరికి కేసులు అక్రమ కేసులు బనాయించారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధ్యాయులు సంతోషంగా ఉన్నారని, ప్రతినెల 1వ తేదీనే జీతాలు అందుకుంటున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ఎమ్మెల్యేల జోక్యం లేకుండా పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించారని గుర్తుచేశారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయడమే కాక, ఇకనుంచి ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివేందుకు విద్యార్థులు క్యూ కట్టేలా లోకేష్ అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో, విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు సీనియర్ కార్యకర్త ముప్పరాజు కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పొన్నగంటి వెంకటేశ్వర్లు కందుకూరు యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దామా కొండప నాయుడు చిత్తారు వెంకటేశ్వర్లు గుడ్లూరు మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మక్కిన రమేష్ బాబు, మనోహరం వివి పాలెం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మనం మాధవరావు, ఎం హనుమంతరావు, పొన్నలూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లింగసముద్రం హైస్కూల్ హెడ్మాస్టర్ కే మాధవరావు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన

(మొదటి పేజీ తరువాయి) ప్రతి ఒక్కరు పోరాటం చేసేదా బీసీల రిజర్వేషన్ ను సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు యర్రంశెట్టి ఆనందమోహన్, నత్తా రామారావు, కంకణాల చిన్న బ్రహ్మయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు వీరేపల్లి రత్నాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అలేపు రవి సుధాకర్ రావు, లంకెలపల్లి ఆంజనేయులు, ఎం హరి బాబు, విశ్వబ్రాహ్మణ సంఘం కందుకూరు మండలం మాజీ కార్యదర్శి బొల్లోజుల బాల బ్రహ్మాచారి, చనమాల రామారావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

అర్ధనగ్న ప్రదర్శన

(మొదటి పేజీ తరువాయి) అత్యధిక శాతం ప్రజలు నెల్లూరు వైపేమగ్గుచూపుతున్నారని తెలిపారు. తమ మండలాన్ని నెల్లూరు జిల్లా లోనే ఉంచేవరకు ప్రతి రోజూ ఏదో ఒక కార్యక్రమం ద్వారా తమ నిరసనను తెలియజేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం లోని కూటమి నాయకులు, జె ఎ సి నాయకులు, ఉపాధ్యాయ సంఘాలు, వైసిపి నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మండల యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర- కందుకూరు: కందుకూరు మండలం యుటి ఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం దాచూరి రామిరెడ్డి విజ్ఞాన్ భవన్ నందు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యవర్గం లో గౌరవాధ్యక్షులుగా ముప్పూరి మాల్యాద్రి అధ్యక్షులుగా దామ కొండప నాయుడు ప్రధాన కార్యదర్శి చిత్తారు వెంకటేశ్వర్లు సహాధ్య క్షులుగా టీ సరోజనమ్మ చదల వాడ కోటేశ్వరావు కోశాధికారిగా ఎం వేణుగోపాల్ రెడ్డి జిల్లా కౌన్సిలర్లా ఎనిమిది మంది సభ్యులు ఎన్నుకోవడం జరిగింది రాబోయే సంవత్సరములో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం దిశగా కందుకూరి యూటీఎఫ్ సభ్యులు నిరంతరం కృషి చేస్తూనే ఉంటారు ఈ కార్యక్ర మానికి ప్రియతమ నేత కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వ రావు హాజరై ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కిలారి వెంకటేశ్వరావు జిల్లా కార్యదర్శులు పొన్నగంటి వెంక టేశ్వర్లు యుటిఎఫ్ సీనియర్ ఉపాధ్యా యులు ముప్ప రాజు కోటేశ్వరరావు కందుకూరు మండల ఉప ాధ్యాయులందరూ కార్యక్రబీనానం విజయవంతం చేశారు.

IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE: NELLORE

O.S.No.39/2025

Canara Bank, Dargamitta Branch, Nellore City, Erstwhile Syndicate Bank, rep. by its Branch Manager. .... Plaintiff

Vs

1. **Eeduru Suresh Babu and another** ...Defendants

NOTICE

To,

D1. **Eeduru Suresh Babu,** S/o Balaiah, D.No.25/2/1732, Umareddy Gunta, NGO Colony, SPSR Nellore District - 524004

D2. **Eeduru Vijay Kumar,** S/o Chinnappa, NIL Home Appartment, IInd Floor, Saraswathi Nagar, Opp. Old Can Office, Dargamitta, SPSR Nellore District - 524004.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు మీపై దావా దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తే **16-12-2025** ది కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

SK.Yasdani, B.Com., LLB.,
వాది తరఫు అడ్వకేట్, నెల్లూరు

IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE: NELLORE

O.S.No.1076/2022

Canara Bank, Brindavanam Branch, Nellore City, rep. by its Branch Manager ...Plaintiff

Vs

1. **I Mobiles,** Rep. by its Prop. Patan Imran Khan and another ...Defendants

NOTICE TO 2nd DEFENDANT

D.Mahesh Kumar S/o D.Venkateswarlu D.No.26/9/287, B.V.Nagar, Nellore.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు మీపై దావా దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తే **16-12-2025** ది కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

SK.Yasdani, B.Com., LLB.,
వాది తరఫు అడ్వకేట్, నెల్లూరు

గొల్లపల్లిలో అయ్యప్ప అంబలి పూజ

విశాలాంధ్ర -వరికుంటపాడు: వరికుంటపాడు మండలం గొల్లపల్లి గ్రామంలోశ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి అంబలి పూజ గురుస్వామి కార్తీక్ స్వామి గారి ఆధ్వర్యంలోఇరుముడి కార్యక్రమం ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగింది. శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి అంబలి పూజ గొల్లపల్లిలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది, ఈ పూజా కార్యక్రమంలో సుమారుగా ముప్పై మంది అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు, చుట్టూ పక్కల గ్రామాలలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు, అయ్యప్ప స్వాములకు, అందరికి అన్నప్రాసదములు అందించటం జరిగింది, అన్ని విధాలుగా ఎంతో వైభవంగా శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి అంబలి పూజ నిర్వహించడం జరిగింది

మాజీ ఎంపీటీసీని పరామర్శించిన రవీంద్ర నాయుడు

విశాలాంధ్ర - దగదర్తి : మండలంలోని పెద్దపుత్తేడు పంచాయతీ మాజీ ఎంపీటీసీ బత్తల రవి అనారోగ్యం కారణంగా తో నెల్లూరులోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ నందు శస్త్ర చికిత్స చేయించు కున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు ఆదివారం హాస్పిటల్ కి వెళ్లి ఆయనను పరామర్శించాడు. వైద్యుల సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని అన్నారు.

యూటీఎఫ్ మండల కౌన్సిల్ సమావేశాలు

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల కేంద్రంలో ఆదివారం యూటీఎఫ్ భవన్‌లో మండల కౌన్సిల్ సమావే శాలు మండల అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశం లో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.యూటీఎఫ్ మర్రిపాడు గౌరవ అధ్యక్షులుగా ఐ.భాస్కర్,మండల అధ్యక్షులుగా విజయభాస్కర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా కటారి సుధాకర్,కోశాధికారిగా షేక్ అబ్దుల్ మునాఫ్,ఎఫ్ డబ్లు ఎఫ్ కన్వీనర్ గా ఎన్.వెంకటేశ్వర్లు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.పై సమావేశమునకు జిల్లా కార్యదర్శి హెచ్ మోహన్ ప్రసాద్,జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ డైరెక్టర్ షేక్ నాయబ్,యూ.టీ.ఎఫ్ సీనియర్ నాయకులు సాంబ శివారెడ్డి,షేక్ ఇస్మాయిల్, రత్తయ్య, శ్రీనివాసులు, గురవయ్య, వెంగయ్య, వెంకటేశ్వర్లు, రఫీ, వెంకటయ్య, దావూద్, మండల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు స్టడీ చైర్స్ పాడ్స్ వితరణ

విశాలాంధ్ర-కొండాపురం: ఉదయగిరి మండలం జిజ్జంపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజు మెగా పిటిఎం 3.0 కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి విద్యార్థుల కొరకు తెలుగుదేశం పార్టీ ఉదయగిరి నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గద్దె రామకృష్ణ యాదవ్ 25వేల రూపాయల విలువ కలిగిన స్టడీ చైర్స్, ప్యాడ్స్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జమ్ము మాధవరావు కు అందజేశారు. ఈనెల 06 వ తేదీ నుండి 15 తేదీ వరకు జరగబోవు 100 రోజుల స్టడీ కార్యక్రమం సజావుగా జరుగుటకు విద్యార్థుల సౌకర్యం కోసం ఎస్.ఆర్.కె" ఫాండేషన్ తరుపున ఆయన అందజేశారు. కొండాపురం మండలం సత్యవోలు అగ్రహారం గ్రామానికి చెందిన గద్దె రామకృష్ణ యాదవ్, బిజ్జంపల్లి గ్రామ సర్పంచ్ లక్కు.రమణమ్మ, ఎస్.ఎం.సి చైర్మన్ అంకణ కవిత, ఎస్.ఎం.సి సభ్యులు గ్రామస్తులు ఆధ్వర్యంలో పాఠశాలకు అందజేశారు. పాఠశాల విద్యార్థుల కొరకు స్టడీ మెటీరియల్ అందజేసినందుకు పాఠశాల సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్.ఎం.సి సభ్యులు విద్యార్థులు అందరూ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా గద్దె రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడుస్తూ తమ వంతుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన అన్నారు. నియోజకవర్గంలో మెగా పిటిఎం లు సజావుగా సాగేలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉదయగిరి మండలం బిజ్జంపల్లి జడ్పీ హై స్కూల్ కి పునర్వైభవం తీసుకుని రావడానికి విశేషంగా కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు జమ్ము మాధవరావు తో పాటు ఇతర బోధన భోదనేతర సిబ్బందికి ఈ సందర్బంగా ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేసారు.

సభ్యులు అడిగిన సమస్య లను పరిష్కరించండి: జెడ్పీటీసి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు లేవనేత్తిన సమస్యలను సంబంధిత అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని జెడ్ పీటీ సీసభ్యులు ఇంటూరి భారతి అధికారులను కోరారు. శనివారం మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ పొనుగోటి మౌనిక అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జడ్పీటిసి సభ్యులు ఇంటూరి భారతి హాజరైనారు. ముందుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వర్ధంతి సందర్బంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల పురోగతిని చదివి వినిపించారు. వ్యవసాయశాఖ అధికారి శేషా రెడ్డి తమ శాఖ పురోగతిని చదివి వినిపించారు ఈ సందర్బంగా పోలినేనిపాలెం ఎంపీటీసీ సభ్యులు చింతలపూడి రవీంద్ర మాట్లాడుతూ గత సమావేశంలో చెప్పింది ఒక్కటి కూడా చేయలేదని,మళ్ళీ సమావేశంలో చెప్పిందే చెప్పి తప్పించు కుంటున్నారని అధికారులను నిలదీశారు. మండలంలో ఎరువుల కొరత ఉందని,బయట ఎరువుల దుకాణాల్లో యూరియా డిఏపి బస్తాలపై 50 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని ప్రభుత్వం నుంచి ఎరువులు రైతు సేవా కేంద్రాలకు తెప్పించాలని కోరారు. ఈ సందర్బంగా సీహెచ్ఓ శివరామయ్య మాట్లాడుతూ మండలంలోని 14 సచివాలయాల్లో మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నట్లు తెలిపారు. అయ్యవారిపల్లి, కొండ సముద్రం, శాఖవరం, కలవళ్ళ, బడేవారి పాలెం, నేకునాంపురం, పోలినేని చెరువు 7 గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అక్కడే వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగపడే విధంగా సక్రమంగా పని ఎందుకు చేయించడం లేదని ఎంపీటీసీ సభ్యులు చింతలపూడి రవీంద్ర ప్రశ్నించారు. ప్రతి సారి చెప్పిందే చెబుతున్నారని అన్నారు. రైతులకు ఉపయోగపడే పనులు కల్పించాలని అన్నారు. సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు అన్నారు. సంవత్సరం కాలం నుంచి పైప్ లైన్ వేయడం లేదని, సమస్య ను పరిష్కరించాలని అన్నారు.చుండి ఆదర్శ పాఠశాలకు వచ్చుకాకర్ల పాలెం, అమ్మపాలెం, గాంధీ నగర్ గ్రామాల విద్యార్థులు బస్సు సౌకర్యం లేక ఆటోలలో డబ్బులు పెట్టి పాఠశాలకు వస్తున్నారని వారి తల్లిదండ్రులు ఎప్పుడు ఏమి జరుగుతుందో అని వారు ఇంటికి వచ్చిన దాకా బయపడుతున్నారని అందువలన వారికి బస్సు సౌకర్యం కల్పించాలని చుండి సర్పంచ్ ఇరుపని సతీష్ అధికారులను కోరారు. ఈ సందర్బంగా మండలస్పెషల్ అధికారి డాక్టర్ చెన్నకేశవులు మాట్లాడుతూ మండలసమావేశం అంటే గ్రామాల్లో ఉండే ప్రతి సమస్య చెప్పుకొని ఆ సమస్య ను పరిస్కారం చూసించే ఒక గొప్ప వేదిక అని అన్నారు.ఇలాంటి సభకు అధికారులు రాకపోవడం ఏమిటని అన్నారు. ఈ సమావేశానికి రాని అధికారులకు నోటీసు ఇచ్చి మళ్ళీ రిపీట్ కాకుండా చూడాలని ఎంపీడీఓ ను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వై. శంకరరావు, ఎంపీటీసీ లు చింతలపూడి రవీంద్ర, చౌడబోయిన యానాది, సర్పంచ్‌లు ఇరుపని సతీష్, చెన్నెబోయిన ఓబులుకొండయ్య, సాదు శ్రీలత వివిధ శాఖల అధికారులు ఏఓ శేషా రెడ్డి, సీ హెచ్ ఓ శివరామయ్య, ఏపివో దయాసాగర్, ఎంఈవో మాల్యాద్రి రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ శ్రీనివాసులు, ఆర్ డబ్ల్యూ ఏ ఈ రాజశేఖర్, అంగన్వాడీ సూపర్వైజర్‌లు సునీత, రూబీనా, వెటర్నరీ డాక్టర్ సుధాకర్, వెలుగు సీ సీ కుమారి, డిప్యూటీ ఎంపీడీఓ నారాయణ రావు, కందుకూరు ఆర్టీసి డిపో వారు, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కలియుగ దైవంతో పెట్టుకోవద్దు జగన్

విశాలాంధ్ర-ముత్తుకూరు: కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామితో పెట్టుకోవద్దని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు హితవు పలికారు. శనివారం మండలంలోని కప్పల డోరువు గ్రామంలో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడిపాజిట్లు కూడా లేకుండా ఓడిపోయినా ఇంకా బుద్ధి రాలేదని తెలిపారు. వెంకటేశ్వర స్వామికి ప్రీతికరమైన కొన్ని కోట్ల మంది మహా ప్రసాదంగా స్వీకరించే లడ్డు గురించి ఆ ఏడుకొండల స్వామి దేవస్థానం గురించి పరకామణిలో జరిగిన దొంగతనం గురించి జగన్ మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని తెలిపారు. స్వామివారికి మొక్కుబడిగా మొక్కులు తీర్చుకునే విధంగా ఆయన హుండీలో వేసే ప్రతి రూపాయి ఆ స్వామివారికి చెందేదే అయితే ఒక అవినీతిపరుడు స్వామివారి పరకామణిలో చోరీ చేస్తే అది చిన్న దొంగతనం అని మాట్లాడుతాడు. ఈ జగన్ తల్లి విలువ చెల్లి విలువ తెలియని వ్యక్తికి దేవుడు యొక్క విలువ ప్రసాదం యొక్క విలువ ఏమి తెలుస్తుంది . ఇటువంటి విలువలు తెలియనటువంటి వ్యక్తి ఈ భారత దేశంలో ఉండటానికి అనర్హుడు వైసిపి నాయకులారా తెలుసుకోండి గత ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజు కూడా దంపతులతో వెళ్లి ఆ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించింది లేదు. ముత్యాల తలంబ్రాలు సమర్పించింది లేదు. కనీసం ప్రసాదం కూడా స్వీకరించన పరిస్థితి లేదు. ఇటువంటి వ్యక్తి ఆనాడు ఒక అవకాశం అని చెప్పి రాష్ట్ర ప్రజలు గెలిపించింది. ఇంకా రాబోయే రోజులలో వైసీపీ పార్టీకి జగన్ మోహన్ రెడ్డికి స్థానం లేదు. రాజకీయాలలో ఈ విషయం గుర్తుపెట్టుకోవాలి. ఇప్పుడుకైనా బుద్ధి జ్ఞానంతో చేసిన తప్పులకి చెంపలు వేసుకొని ఆ స్వామివారి కోట్ల మంది భక్తులకి క్షమాపణ చెప్పాల్సిందే. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు సందూరి శ్రీహరి ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, బోలా అశోక్, శ్రీను ,శ్రీనివాసులు, గిరీష్ ,శివరాత్రి సందీప్ ,పోట్లూరు సుబ్రహ్మణ్యం ,కావలి మస్తాన్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

బైక్ ఢీకొన్న ఆటో

విశాలాంధ్ర-కలువాయి :కలువాయి మండలం, బ్రాహ్మణపల్లి గ్రామసమీపంలో గుంతని తప్పించబోయి బైక్ నిఢీ కొన్న ఆటో. సంఘటన ఆదివారం చోటు చేసుకుంది బైక్ పై వున్న వ్యక్తి కాలుకి తీవ్ర గాయంకావడంతో 108 అంబులెన్సు లో ఆత్మకూరు ప్రభుత్వ హిస్పిటల్ కి తరలించారు తరలించారుక్షతగాత్రుడు అనంతసాగరం మండలం పాతాళపల్లి గ్రామానికి చెందిన కత్తి రాజేంద్ర గా గుర్తించారు.

జూనియర్ కాలేజీలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర -కొండాపురం: కొండాపురం లోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపల్ వై విజయలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని అన్నారు. రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించారన్నారు. అంబేద్కర్ బాల్యం విద్యాభ్యాసం గురించి విద్యార్థి విద్యార్థి విద్యార్థులకు వివరించారు. అనంతరం ఎన్‌సిసి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో నిందితుని అరెస్ట్

విశాలాంధ్ర-కావలి కావలి రూరల్ మండలం బుడం గుంట గేట్ సమీపంలో పాన్ శేఖర్ దగ్గర నుండి 2.40 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నానని కావలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు పేర్కొన్నారు. పోలిస్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ గంజాయిపై నిఘా ఉంచడంతో నిందితుని అరెస్ట్ చేశామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు బాజి బాబు, తిరుమలరెడ్డి, సిబ్బంది ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

హెల్మెట్ వాడకంపై అవగాహనా ర్యాలీ

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండల కేంద్రమైన మనుబోలు పోలీస్ స్టేషన్లో హెల్మెట్ వాడకం బై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా 180 మంది వాహన చోదకులకు మోపూరు ధనుంజయ రెడ్డి సహకారంతో హెల్మెట్లను రూరల్ డిఎస్పి శ్రీనివాస్ రావు చేతులు మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అజంతా వెజెండ్ల ఆదేశాల మేరకు వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలన్నారు. సంవత్సరానికి 13 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ వాడకుండా మరణిస్తున్నారని వివరించారు. హెల్మెట్ వాడకం వల్ల వాహన చోదకులకు భద్రత పెరిగి ప్రాణాలు నష్టపోకుండా ఉంటారని సూచించారు. ముఖ్యంగా యువత అధిక స్పీడుగా వెళుతూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని కచ్చితంగా హెల్మెట్ వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ శివరామకృష్ణ రెడ్డి, పొదలకూరు ఎస్సై శివరామకృష్ణ, మనుబోలు ఎస్సై శివ రాకేష్, మనుబోలు పోలీస్ సిబ్బంది: ఏఎస్ఐ బాబి, మాధవరావు, ముఖేష్, రాజేంద్ర ,శ్రీనివాసులు, రమేష్ బాలాజీ ,రబ్బాని, మస్తాన్ టిడిపి నాయకులు: ముంగర విజయభాస్కర్ రెడ్డి, చల్లగరి చిట్టిబాబు, దందు చంద్రశేఖర్ రెడ్డి, సాని వెంకటరమణయ్య, బండి రవీంద్ర ,పుట్ట మస్తాన్ ,జనసేన నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు బాయ్స్ హైస్కూల్ విద్యార్థి ప్రతిభ

హాకీలో రాష్ట్రస్థాయికి ఎస్కె.తాజుద్దీన్ ఎంపిక

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు ఉమ్మడి ప్రకాశం జిల్లా 69వ అండర్-17 హాకీ టోర్నమెంట్లో కందుకూరు బాయ్స్ హైస్కూల్ విద్యార్థి అత్యద్భుతమైన ప్రతిభను కనబరిచి, పాఠశాల జిల్లాకు గర్వకారణంగా నిలిచాడు ఈ టోర్నమెంట్ లో ఈ పాఠశాల నుంచి జిల్లా జట్టుకి ఎంపికైన ఈ క్రీడాకారుడు 9వ తేదీ నుండి కడప జిల్లా పులివెందులలో జరగనున్న 69వ ఎస్ జి ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్లో పాల్గొంటున్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి మాట్లాడుతూ, రాష్ట్ర ఛాంపియన్షిప్లోనూ పాల్గొని విజయం సాధించాలని, తద్వారా జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థుని అభినందిస్తూ ఆకాంక్షించారు.విద్యార్థి నీ అభినందించే కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.నరసింహమూర్తి, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎం రమణయ్య స్టాఫ్ సెక్రటరీ చిత్తారు వెంకటేశ్వర్లు , వ్యాయామ ఉపాధ్యాయులు ఉప్పుటూరి సుబ్రహ్మణ్యం , మెండా నరసింహ ఇతర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .పాఠశాలలోని ఉపాధ్యాయ బృందం ఎంపికైన క్రీడాకారునికి వారి తదుపరి పోటీలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-కావలి: ముంగమూరు భవానీ ఆదరణ ఎయిడ్స్ కేంద్రంలో కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్ర క్రమానికి అతిథు లుగా ఐ. సాయిప్రసాద్ మరియు యం. మాలకొండారెడ్డి హాజరై మాట్లాడుతు ఎయిడ్స్ గతంలో లాగా భయంకరమైన వ్యాధి కాదని దీనికి ప్రిలిమనరి స్టేజిలోనే డాక్టర్స్ పర్యవేక్షణలో మందులు తీసుకొని నివారించు కోవచ్చుని, అక్కడ వారికి అందుచున్న సౌకర్యాలు అడిగి తెలుసు కున్నారు. ఎవరయినా ఎయిడ్స్ వ్యాధి గ్రస్థులు తమకు న్యాయ సహాయం కావాలి అని అంటే వారికి ఉచితంగా అందిస్తారని, అలాగే దీనిని నిర్వహించడం కూడా కష్టం అని నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. సంక్షేమ పథకాలు వినియోగించు కోవాలన్నారు. ఈ కార్య క్రమం కావలి మండల న్యాయ సేవాధికారిక చైర్మన్ ఎ. గీతా వాణి ఆదేశాల మేరకు లీగల్ ఎయిడ్ మెంబరు మరియు న్యాయవాది ఐ. సాయి ప్రసాద్ మరి యు లోక్ అదాలత్ మెంబరు యం. మాలకొండారెడ్డి, పి యల్వి సిహెచ్. అశోక్, నిర్వాహకులు కె. సింహాద్రి. భవాని పాల్గొన్నారు. పేదవారు, వృద్ధులు మండల న్యాయ సేవాధికారిక సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చునని అవగాహన కల్పించారు.

రైతులు సంక్షేమాన్ని గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం: కాకాని

విశాలాంధ్ర-మనుబోలు: రైతుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం గాలికొదిలేసిందని మాజీ మంత్రి కాకాని విమర్శించారు. మనుబోలు మండలంలో కొలనుకుదురు కటుపల్లి గ్రామాలలో ప్రజలు రైతులతో కలిసి దిత్వా తుఫాను ప్రభావిత ప్రాంతాలలో మాజీ మంత్రి మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదిత్వా తుఫాను ప్రభావంతో సంభవిస్తున్న భారీ వర్షాలకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటిస్తూ, రైతులు, ప్రజల ఇబ్బందులను తెలుసుకుంటున్నామన్నారు.నియోజకవర్గంలో ఎక్కడ పర్యటించినా పూర్తిగా దెబ్బతిన్న నారుమళ్లను చూపిస్తూ రైతులు బోరుబోరుమని తమ బాధను వెళ్ళ బుచ్చుతు న్నారన్నారు.నాలుగు రోజులుగా దిత్వా తుఫాను ప్రభావంతో రైతులు కష్టాలు పడుతుంటే, సోమిరెడ్డి మొక్కుబడిగా పర్యటిస్తూ, మాటలతో సరిపెడుతున్నాడన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండుంటే, రైతులను అన్ని విధాలా ఆదుకొని అండగా నిలిచేదన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పార్టీలకతీతంగా రైతుభరోసా కేంద్రాల ద్వారా సమగ్రంగా, సంపూర్ణంగా ఎరువులను గ్రామాలలోనే, రైతు ముంగిటనే అందించామన్నారు.కూటమి ప్రభుత్వం రైతులకు సంవత్సరానికి 20 వేలు పెట్టుబడి సహాయం అందిస్తానని, 40వేలకు గాను 10వేలు మాత్రమే చేతికిచ్చి, మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం రేషన్ కార్డులు పంచినట్లు యూరియా కార్డులను రైతులకు పంచుతున్న సిగ్గు మాలిన ప్రభుత్వమని అన్నారు.రైతులు యూరియా బస్తా 900 రూపాయలు పెట్టి కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.రైతులకు అందాల్సిన యూరియాను కూటమి నేతలు బ్లాక్ మార్కెట్ కు తరలించి, సొమ్ము చేసుకుంటున్నారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు తప్ప, సోమిరెడ్డి 18 నెలల కాలంలో ఒరగబెట్టిందేమి లేదన్నారు.సోమిరెడ్డి ప్రశ్నించే వారిపై అక్రమంగా కేసులు పెట్టడం తప్ప, ప్రజలకు ఉపయోగపడే, ఒక్క పని చేయలేదు.సోమిరెడ్డి ప్రజలు గెలిపించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులను తొలిగించే ప్రయత్నం చేస్తూ, వేధింపులకు గురి చేస్తున్నాడన్నారు .ప్రజల అవసరాలను ప్రక్కనబెట్టి, కక్ష్య సాధింపులే ధ్యేయంగా సోమిరెడ్డి పనిచేస్తున్నా డన్నారు.సోమిరెడ్డి ప్రభుత్వ భూములతో పాటు, దేవుని భూమిని కూడా అమ్మేసుకొని సొమ్ము చేసుకుంటు న్నాడని, సోమిరెడ్డి దేవుని భూమిని, కోటి రూపాయలకు లేబెట్ యజమానులకు అమ్మేయడం తప్పని చెబితే, తనపై కేసులు పెట్టిస్తున్నాడన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనను, చంద్రబాబు పరిపాలనను రాష్ట్ర ప్రజలు బేరీజు వేసుకొని, తిరిగి జగన్మోహన్ రెడ్డి పాలనను కోరుకుంటున్నారన్నారు. భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను, ప్రజలను కూటమి రోజు ఏ విధంగా ఆదుకుంటుందో ప్రజలకు సరైన స్పష్టత ఇవ్వకపోవడం లేదన్నారు.మొంథా తుఫానులో నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు నష్టపరిహారం ప్రభుత్వం అందివ్వలేదని,కూటమి ప్రభుత్వం వెంటనే ద్విత్వా తుఫాను ప్రభావంతో కలిగిన నష్టానికి అంచనాలు తయారు చేసి, నష్టపరిహారం అందించడంతో పాటు, మొంథా తుఫానులో నష్టపో యిన వారికి నష్టపరిహారంఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామ న్నారు. కూటమి ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలు, రైతులతో కలిసి పోరాటం చేయడానికి సిద్ధంగావు న్నామన్నారు. ఆయన వెంట హరి గోపాల్ రెడ్డి, సర్పంచ్ వెంకట రమణయ్య, భాస్కర్ గౌడ్, కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, కిషోర్ నాయుడు, కుదుముల వెంకట రమణయ్య గౌడ్, జానకిరామిరెడ్డి, గుండాల ఆదినారాయణ, గుంజి రమేష్, గువ్వూరు సుధాకర్ రెడ్డి, దయాకర్, మహేంద్ర వర్మ, తుపాకుల గిరి, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సిటీ బస్సు డ్రైవర్, కండక్టర్లపై

దాడికి దిగిన యువకులు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:నెల్లూరు నగరంగం లోని సుబేదారు పేట నక్కలోళ్ల సెంటర్ లో ఒక టౌన్ బస్ డ్రైవర్ కండక్టర్ పై విచక్షత రహితంగా మొఖం పై బ్లేడు కోసిన ఘటన చోటు చేసుకుంది.ఒక ప్రయివేట్ సిటీ బసు బాబు ఐస్ క్రీమ్ సెంటర్ వద్ద ముగ్గు రు యువకులు రోడ్డు మీద ద్విచక్ర వాహనం పెట్టుకొని మాట్లాడు కుంటుండగా కొత్త హాల్ మీదుగా వచ్చిన బస్సు హారన్ కొట్టడంతో అక్కడ ఉన్న యువకులు

పట్టించుకోకుండా ఉన్నారని కండక్టర్ అడగడం తో వాగ్వాదం జరిగింది డ్రైవర్ కండక్టర్ లు యువకులు వాహనతాళ్లం తీసుకెళ్లారని దింతో ఆగ్రహించిన యువకులు బస్సును వెంబడించి నక్కలోళ్ల సెంటర్ గొడవ పడ్డారని తెలిసింది.గొడవ పెద్దది కావడం తో డ్రైవర్ మస్సూర్ కండక్టర్ సలీమ్ల పై దాడి చేశారు బ్లేడు తో మొఖం పై కొసరని గాయపడ్డ వారు తెలిపారు.వీరు సంత పేట కు చెందిన మదన్,తేజలుగాతెలిసింది.సంత పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

వరవ కాలువను పరిశీలించిన బిజెపి నేతలు

విశాలాంధ్ర - పొదలకూరు భారతీయ జనతా పార్టీ పొదలకూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఆది వారం పొదల కూరు లో ఉన్నటువంటి చెరువు వరవ కాల వను పరిశీలిం చారు. స్థానిక రమణారెడ్డి కాలనీ నుంచి వెళ్లే కాలువలో పిచ్చి మొక్కలు తుంగ ,తాగి పడేసిన బీరు బాటిల్స్ మొత్తం బ్లాక్ అయిపోయి నీళ్లు నిలిచిపోయి దుర్గంధపు వాసన రావడంతో శ్రీనివాసులు నాయుడు ప్లాట్లలో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్ళేప్పుడు కాలువ దగ్గరకు వచ్చేసరికి దుర్గంధం రావడంతో ముక్కులు మూసుకొని పోవాల్సి వస్తుంది. తూములు పక్కనే ఉన్న కట్ట తెంచుకొని ప్లాట్లోకి ఆ దుర్గంధపు వాసన నీళ్లు వెళుతున్నాయి.కావున ఇరిగేషన్ శాఖ అధికారులు పరిశీలించి కాలువనుశుభ్రపరిచి చెరువులోకి నీరు పోయే విధంగా జెసిబి తో శుభ్రం చేయవలసిందిగా వారు కోరారు.టైలర్ కాలనీ దగ్గర మసీదుకుపోయే తూములు వేసి చెప్టపోసి ఉన్నారు .ఆ చెప్ట తూములు భూమిలోనికి కుంగి పోయి కింద పడిపోయి కాలువ కు అడ్డంగా పడిపోయి వున్నాయి. ఇటీవల వచ్చిన వర్షాలకు నీళ్లు నిలిచి ఇళ్లల్లోకి పోయినాయి . అక్కడి ప్రజలు నానా అవస్థలు పడ్డారు. వారు అక్కడి కాలువను పూడిక తీసి ఆ మట్టిని పక్కనే ఉన్న రోడ్డుపై వేసి రోడ్డు బ్లాక్ చేయడం జరిగింది. దానివలన ప్రజలు యిబ్బంది పడ్డారు.ప్రతి సంవత్సరం ఎంతో కొంత నగదు వచ్చినా యధావిధి గానే కాలువ ఉన్నది. ఇరిగేషన్ అధికారులు వెంటనే కాలవను రిపేర్ చేసి చెరువులోకి నీరు పోయే విధంగా చేసినట్లయితే భూగర్భ జలాలు ఆ చెరువులో ఉన్న నీళ్ల వలన వచ్చే వేసవికాలంలో బోర్లలో నీలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. లేనియెడల చెరువులో నీళ్లు లేకపోతే భూగర్భ జలాలు అంతరించిపోతాయి. అలా చేసినట్లయితే పొదలకూరు చెరువు కింద రైతులు వరి వేసుకుని పంట పండించుకోగలరు. కావున వెంటనే ఇరిగేషన్ అధికారులు కాలువ మొత్తం పూడిక తీసి పొదలకూరు గ్రామ ప్రజలు ఆరోగ్యం వంతులుగా ఉండాలని మేము ఈ కాలువను పరిరక్షించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ రాష్ట్ర మాజీ కార్యదర్శి చింతగింజల సుబ్రహ్మణ్యం ,బిజెపి నెల్లూరు జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు మాముడూరు రవీంద్ర బాబు, పొదలకూరు మండలం బిజెపి ఉపాధ్యక్షులు చొప్పా వెంకటేశ్వర్లు,పొదలకూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.